మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :254 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 12-02-2025 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ప్రపంచ శాంతికై భారత అణు శక్తి..




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటన కొనసాగుతోంది. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మోడీ పలు సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇక ఈ పర్యటనలో కీలకమైన అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ (%×ుజు=%)ను మోడీ సందర్శించనున్నారు. ఇది క్లీన్ న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని సృష్టించే లక్ష్యంతో ఒక ప్రధాన శాస్త్రీయ సహకార ప్రాజెక్ట్. ముఖ్యంగా భారతదేశం %×ుజు=%లో కీలక భాగస్వామిగా ఉంది. కాగా భారతదేశం నిరంతరం అణు వ్యాప్తి నిరోధక, శాంతియుత అణు సాంకేతిక విస్తరణకు తన వంతు కృషి చేస్తోంది. బాధ్యతాయుతమైన అణుశక్తి సంస్థ (%×ూజూూ%) భద్రతా చర్యలతో సహా అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ఉంది. అలాగే ప్రపంచ నిరాయుధీకరణ ప్రయత్నాలకు మద్దతుగా నిలుస్తోంది. కాగా వికసిత్ భారత్ మిషన్ లో భాగంగా అణుశక్తి మిషన్ కింద, 2025-26 కేంద్ర బడ్జెట్ లో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల పరిశోధన, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 20,000 కోట్లు కేటాయించింది. ఈ గణనీయమైన పెట్టుబడి శాంతియుత అణు అనువర్తనాలకు భారతదేశం విస్తృత నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. సురక్షితమైన, స్థిరమైన అణుశక్తిలో అగ్రగామిగా దాని పాత్రను బలోపేతం చేస్తుంది. 2033

## తెలంగాణలో ఉపఎన్నికలు ఖాయం



హైదరాబాద్, ఫిబ్రవరి 11: తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జోస్యం చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమి తప్పదని ఆయన స్పష్టం చేశారు. తాడికొండ రాజయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తారన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చింతమడకలోని ఫామ్ హౌస్‌లో సీఎం కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్యతో పాటు ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి.. వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు ఖాయని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో రాజయ్యతోపాటు చేరిన వారిలో కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తు చేసుకుంటే..



హైదరాబాద్, ఫిబ్రవరి 11: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే అని కేటీఆర్ అంటున్నారని.. అయితే ఆయన తన చెల్లి కల్వకుంట్ల కవితను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఈ సర్వే, ప్రొఫార్మా లో ఎక్కడ తప్పులు జరిగాయో చెప్పాలంటూ మాజీ మంత్రి కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. పార్టీ ఎమ్మెల్యేలలో అసంతృప్తి అనేది తనకు తెలీదన్నారు. అలా అని తాను ఎవరిని ఎంకరేజ్ చేయడం లేదన్నారు. అయితే దేవాదాయ శాఖలో ఉద్యోగుల కొరత ఉందని.. అడ్మినిస్ట్రేషన్‌కు ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఉద్యోగులను తీసుకోవడం ఇప్పుడు కొత్తేమీ కాదని చెప్పారు.

## మా పోరాటం ఆగదు.

సిద్దిపేట: రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. ఇవాళ(మంగళవారం) సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను

2లో



## అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

హైదరాబాద్, ఫిబ్రవరి 11: తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 తర్వాత ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని ఆయన గుర్తు చేశారు. పువ్వాడ అజయ్ లాంటి ఉత్సాహవంతమైన నాయకుడు ఓడిపోవడం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఓటమి పాలైనా కూడా ప్రజలకు



కష్టం వస్తే బీఆర్ఎస్ నాయకుల గులాబీ దండు ఏడాది కాలంగా వారికి అండగా ఉందని స్పష్టం చేశారు. ఖమ్మంలో వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చాడన్నారు. ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎంతో కలిసి ముగ్గురు మంత్రులు ఉన్నారని.. కానీ వరదల సమయంలో వాళ్ల వల్ల ఒక్క పైసా కూడా ఉపయోగం లేదని కేటీఆర్ పెదవి విరిచారు. ఒక కుటుంబం వరద నీటిలో చిక్కుకుంటే కనీసం హెలికాప్టర్ తెప్పించి.. వారిని కాపాడాలన్న సోయి సైతం ఈ మంత్రులకు లేదని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ పర్యటనకు కాంగ్రెస్ అగ్రనేత..



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమంగళవారం తెలంగాణ లోని వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ రోజు సాయంత్రం 5.30 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి చాపర్‌లో వరంగల్చేరుకుంటారు. అక్కడ పర్యటన ముగించుకున్న అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. తర్వాత రాత్రి 7:30 గంటలకు అక్కడి నుంచి రైలులో చెన్నై కు బయలుదేరి వెళతారు. వరంగల్‌లో ప్రైవేటు కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశంపై రాహుల్ గాంధీ ప్రజల రియాక్షన్ తెలుసుకొనున్నారు. అలాగే రైల్వే ప్రయివేటీకరణ అంశంపై రైలు ప్రయాణికుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నారు. ఈ సందర్భంగా ట్రైన్‌లో విద్యార్థులతో రాహుల్ ప్రోగ్రాం నిర్వహిస్తారు. కాగా ఏఐసీసీ అగ్రనేత ఆకస్మిక పర్యటన తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. కాగా రాహుల్ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పీసీపీ కమిటీ నిర్మాణంకు సంబంధించి ఏమైనా సంకేతాలు వెలువడుతాయా అన్నదానిపై పార్టీ వర్గాలు దృష్టి సారించాయి.

## రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదు..



రంగారెడ్డి జిల్లా (చేవెళ్ల): రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్ ఇచ్చారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇవాళ(మంగళవారం) చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేశారు.

## అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పోటీ చేయట్లేదు



హైదరాబాద్: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో

# ప్రపంచ శాంతికై భారత అణు శక్తి..

నాటికి కనీసం ఐదు స్వదేశీంగా అభివృద్ధి చేయబడిన %హావీ=%లను రూపొందించడం, అమలు చేయడం దీని ప్రధాన లక్ష్యం. ఇది భారతదేశం లో ఇంధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ ఇంధన భద్రతకు కూడా దోహదపడుతోంది.అంతకు ముందు %ూా×% టెక్నాలజీతో ఉ ద్యోగాలు పోతాయన్న అపోహను దూరం చేయాలని పిలుపునిచ్చారు ప్రధాని మోదీ. పారిస్ %ూా×% యాక్షన్ సమ్మిట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. పక్షపాతానికి తావు లేకుండా %ూా×% టెక్నాలజీ ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు. %ూా×% టెక్నాలజీకి మానవత్వాన్ని జోడించారు ప్రధాని మోదీ. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో %ూా×% యాక్షన్ సమ్మిట్‌ను ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి ప్రారంభించారు. %ూా×% మిగతా టెక్నాలజీలతో పోలిస్తే భిన్నంగా పనిచేస్తుందన్నారు మోదీ.. ఈ సదస్సుకు సహ అధ్యక్షత వహిస్తున్నారు మోదీ.. ప్రపంచలో టాప్ టెక్ కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వచ్చే %ూా×% యాక్షన్ సమ్మిట్‌ను నిర్వహించేందుకు భారత్ సిద్ధంగా ఉ ందన్నారు. %ూా×% టెక్నాలజీలతో ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు మోదీ. ప్రజల జీవితాలను %ూా×% టెక్నాలజీ ఎంతో ప్రభావితం చేస్తోందన్నారు. అయితే %ూా×% టెక్నాలజీతో చాలా ఉద్యోగాలు పోతాయన్న భావన ఉందని , ఈవిషయంపై ప్రపంచదేశాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు %ూా×% కారణంగా ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు కోల్పోతారనే ఊహాగానాలు ఉన్నాయని కానీ కొత్త సాంకేతికత కొత్త అవకాశాలను సృష్టిస్తుందనడానికి చరిత్ర సాక్ష్యంగా ఉందన్నారు మోదీ. కొత్త టెక్నాలజీ రాక కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందన్నారు. %ూా×% టెక్నాలజీతో వస్తున్న మార్పులపై యువతకు అవగాహన కల్పించి, సవాళ్లను ఎదుర్కొనేలా యువతను సిద్ధం చేయాలని మోదీ పిలుపునిచ్చారు.

# మా పోరాటం ఆగదు.

అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర (%మీస్రా%) కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.

# అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పోటీ చేయట్లేదు

వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు.మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# ప్రతి కార్యకర్తను పలకరించే మంచి మనసున్న వ్యక్తి మన ఎమ్మెల్యే మందుల

## దళిత ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం అగ్రకుల నాయకులకు తగదు

## ఎమ్మెల్యే పై చేస్తున్న ఆరోపణలు మానుకోకుంటే యావత్ దళిత జాతి తరపున తగిన బుద్ధి చెప్తాం


## తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 11:** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ప్రతి గ్రామ గ్రామీణ గడపగడపకు తిరిగి నాయకులను కార్యకర్తలను పలకరించి వారి అభివృద్ధిలో భాగస్వామ్యం వ్యక్తి మన ఎమ్మెల్యే మందుల సామేల్ అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆయన సంప్రదించకుండానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ అగ్రకుల నాయకుల ఆదరాభిమానుల కోసం నియోజకవర్గ కోసం అహర్నిశలు కష్టపడుతూ పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఉన్నది లేనట్టుగా చెప్పి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులకు ఎమ్మెల్యే పై తప్పుడు సమాచారం ఇచ్చుకుంటూ దొంగచాటుగా పదవులు తెచ్చుకోవడమే కాకుండా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అర్ధరహితమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు పార్టీ పదవులను స్థానిక ఎమ్మెల్యే అందించడం



జరుగుతుందని, అది తెలియకుండానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెత్తానం చెల్లదని ఆయన సంతకం చెల్లదని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తూ దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతున్నారని అన్నారు. అలాంటిది పార్టీ గీత దాటి ఎమ్మెల్యే పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న వ్యక్తులకు క్రమశిక్షణ చర్యలు వర్తించావ అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ నాయకులు సౌమ్యుడు అయినా సామెల్ కు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చి గౌరవించగా ఎన్నికల రణరంగంలో తుంగతుర్తి నియోజకవర్గంలో 52,000 భారీ మెజార్టీతో ఈ ప్రాంత ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. అక్రమ సంపాదనలకు అలవాటు పడి కొద్ది మంది ఎమ్మెల్యే పై చేస్తున్న ఆరోపణలు ఇకనైనా మానుకోకుంటే యావత్ దళిత జాతి తరపున తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను,సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, గుగులోతు రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెలో బీసీ జెండా ఎగురవేస్తాం. కుడికాల భాస్కర్



**హనుమకొండ ఫిబ్రవరి 11 నమస్తే హైదరాబాద్** గామ గ్రామాన సంస్టగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ కార్య నిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అన్నారు.

బీసీ ఆజాది ఫెడరేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిలవరంగల్ మండలం, బొల్లికుంట గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుడికాల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52%నికిపైగ ఉన్న బీసీలు విద్య, ఉ ద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు, బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మధుసూదన్ రాజు ఉమ్మడి వరంగల్ జిల్ల ఇంచార్జ్ జినుకల లక్ష్మణ్ రావు వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ లోపర్యటించిన జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి.. ...



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సీపీ జోయల్ డేవిడ్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటీ జంక్షన్, గచ్చిబౌలి జంక్షన్, రాడిసన్ జంక్షన్ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఐఐటీ జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధి చేసి.. వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగనిరీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఐఐటీ జంక్షన్‌లో చేపట్టనున్న ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణాలకు ఆస్తుల సేకరణ, ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఏల సుందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత ఏల సుందర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఏల సుందర్ కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# కార్పొరేటర్ గా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న గంగాధర్ రెడ్డి.....



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : గచ్చిబౌలి డివిజన్‌ను కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌గా గెలిచి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు గంగాధర్ రెడ్డిని కలసి శాలువాతో సత్కరించి, బొకేలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో జీహెచ్ఎంసీ నుండి రూ.107 కోట్లతో, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ నుండి రూ. 44 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, తాను గెలిచినప్పటి నుండి సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, అంతర్గత రోడ్లు, పార్కుల అభివృద్ధి, మోడరన్ డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఫ్లైఓవర్లు, రహదారి విస్తరణ పనులు చేపట్టాలమని, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త ఫ్లైఓవర్, రోడ్ విస్తరణ పనులు ప్రారంభించామని, నానక్ రామ్ గూడ %–% ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు ప్రత్యేక రహదారి అభివృద్ధి చేశామని తెలిపారు.స్మార్ట్ డివిజన్ గా అభివృద్ధి చేస్తున్నామని, స్మార్ట్ స్ట్రీట్ లైటింగ్, సిసి కెమెరాలు, రోడ్లపై సాంకేతిక ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఏ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రజలు నమ్మకంతో తనను గెలిపించినందుకు గంగాధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, గచ్చిబౌలి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసి, అత్యాధునిక సౌకర్యాలతో ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, బస్తి వాసులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారికి ఘన సన్మానం....

## ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి గారి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అశోషియేషన్ అధ్యక్షులు భక్తిశ్వర్ ,కార్యదర్శి కళ్యాణ్ కుమార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ గౌరవ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డి , జక్క వెంకట్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసి, ఆత్మీయ సేవకుడు 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు.అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారు మాట్లాడుతూ 25వ డివిజన్ లోని కాలనీ ల ప్రజలకు సేవ చేసే అదృష్టం, నిరంతరం కాలనీ ప్రజలు అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో మీ వెంటే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆహార పొట్లాలు అందించిన. జీసస్ ప్రేయర్ హాల్ బోధకుడు మర్య దాస్

## ఆహార పొట్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార పసునూరి మనోహర్

కాజిపేట్ ఫిబ్రవరి 11 నమస్తే హైదరాబాద్ కాజీపేట పట్టణ బాలాజీ నగర్ ప్రాంతంలోని జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని సాయంత్రము కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేదలు,నిరాశ్రయులైన పేదలకు ఆహార పొట్లాలు అందించడం జరిగినది..ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు ఆహారాన్ని అందించినారు ..అనంతరం మనోహర్ మాట్లాడుతూ జీసస్ ప్రేయర్ హాల్ వ్యవస్థాపక బోదకుడు బ్రదర్ మర్యా దాస్ ప్రతినెల నిరుపేదలకు నిరాశ్రయులకు ఆహారాన్ని అందించుటలో ముందు ఉన్నట్టున్నారు.. ఒక పేద పాస్టర్ అయి ఉండి ప్రతి నెల ఈ విధంగా తన ఆదాయం నుండి పేదలకు ఆహారాన్ని అందించడము మనమందరము గర్వించదగ్గ విషయము అని అన్నారు..దాతలు ఎవరైనా ఇలాంటి కార్యక్రమానికి సహాయం చేయాలనుకుంటే మర్యా దాసుకు ఫోన్ పే ద్వారా కానీ స్వయంగా కలిసి గానీ సహాయం అందించగలరు .. ఇంకా ఈ కార్యక్రమంలో అడ్వకేట్



కన్దారి రాజమౌళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు దేవయ్య , సంఘం ప్రధాన కార్యదర్శి మేకల ఉపేందర్ ,కార్యదర్శి క్రిస్టఫర్ , నవీన్ రెడ్డి , తాళ్లపల్లి ఆనందం , రేణుకుంట్ల ఉమా మహేష్, రామంచ సారంగపాణి, పాస్టర్ సి పాల్, మేస్త్రి కోటేష్ ,పిల్లి కిష్టఫర్ , మున్సిపల్ వర్కర్ రవి తదితరులు హాజరై పేదలకు అన్నదానాన్ని అందించినారు.

# కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించాలి



దేవర్పుల ( నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో ముఖ్య నాయకుల కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి సత్తా చూపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు, గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు.పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని గ్రామస్తులు నమ్మవద్దన్నారు.భూమిలేని పేదలను గుర్తించి రైతు భరోసా అందిస్తుందన్నారు.

కొత్త,పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. పార్టీలో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని,వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.దేవరుప్పుల ప్రజలకు అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో, మండల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి : చైర్మన్ అరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగం ఆడిట్ పేరాల పై అసెంబ్లీ ప్రాంగణంలోని కమిటీ హాలులో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యులు టి.భాను ప్రసాదరావు , రేవూరి ప్రకాష్ రెడ్డి , అహ్మదిబిన్ అబ్దుల్లా బాలల , అకౌంటెంట్ జనరల్ , పి. మాధవి అసెంబ్లీ లేజిస్లేచర్ డాక్టర్.వి నర్సింహా చార్యులు వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు ఇతర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు.,పేద ప్రజలు ఎవరు వైద్యం కోసం ఇబ్బది పడకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షల కోసం వచ్చే వారికి అన్ని రకాల వసతులు కల్పించాలని, వైద్య పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడలని అన్నారు. వైద్య పరీక్షల కోసం వాడే పరికరాల వాడకం, నిర్వహణ



సక్రమంగా చూడాలని , నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ ను మెరుగుపచాలని, బస్తీ దవాఖానలలో వైద్య నిర్వహణ పనితీరు మెరుగుపర్చాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని, నిత్యము పర్యవేక్షణ చేయాలని %ూాజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఆడిట్ పేరా 3.7 క్రియ రహిత పరికరాలు, ఆడిట్ పేరా 3.5 మానసిక ఆరోగ్య సంస్థ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు గూర్చి. ఆడిట్ పేరా 3.4 రక్త భాగాల కారకాల యూనిట్ల పనితీరు , ఆడిట్ పేరా 3.10 పీజీ సీట్ల పెంపు కోరుకు ,ప్రభుత్వ కళశాలను బలోపేతం మరియు ఉన్నతికరణ చేయడం , ఆడిట్ పేరా 3.11 పనిచేయని మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ల గూర్చి సవివరంగా చర్చించారు.

# 'ఉత్తమ జర్నలిస్ట్' గా శ్రీధర్ యాలాల

## ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ 2025

**హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్):** జర్నలిజం రంగంలో విశేష సేవలందించిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకుడు శ్రీధర్ యాలాల హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ కార్యక్రమంలో "ఉత్తమ జర్నలిస్ట్" అవార్డును అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా జర్నలిజం, సినిమా, మాధ్యమ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రతిభావంతులను గౌరవించే ఈ ప్రతిష్టాత్మక అవార్డులో శ్రీధర్ యాలాల కు ఈ గుర్తింపు దక్కడం గర్వకారణంగా మారింది.

జర్నలిజం రంగంలో శ్రీధర్ యాలాల కృషి

పెద్ద ఎత్తున మారుతున్న రాజకీయ, సామాజిక వ్యవస్థలను లోతుగా విశ్లేషిస్తూ, ప్రజలకు నిజమైన సమాచారం అందించడంలో శ్రీధర్ యాలాల కీలక పాత్ర పోషించారు. ఆయన జర్నలిజం ప్రయాణం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, నిజాయితీతో, అంకితభావంతో తన వృత్తిని కొనసాగించారు. రాజకీయ విశ్లేషకుడిగా ఆయన చేసిన విశ్లేషణలు, విశ్వసనీయమైన వార్తల నివేదికలు పత్రికా ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచాయి.

ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ కమిటీ ఈ అవార్డును ప్రదానం చేయడానికి శ్రీధర్ యాలాల జర్నలిస్టిక్ ప్రతిభ, సమాజంపై ఆయన చూపించిన సుదీర్ఘ ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంది.

అవార్డు కార్యక్రమ విశేషాలు

ఈ అవార్డును అందుకోవడానికి శ్రీధర్ యాలాల ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయనతో పాటు అనేకమంది ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.

అవార్డును స్వీకరించిన అనంతరం శ్రీధర్ యాలాల మాట్లాడుతూ.. "ఈ అవార్డు నాకు వ్యక్తిగతంగా గౌరవం మాత్రమే కాదు, జర్నలిజం రంగానికి దక్కిన ఘనత.



నిజాయితీ, బాధ్యతాయుతంగా వార్తలను ప్రజలకు అందించడమే నా జీవిత లక్ష్యం. నా జర్నలిజం ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన నా కుటుంబ సభ్యులకు, సహోద్యోగులకు, మిత్రులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను" అని అన్నారు.

ఈ గౌరవంతో శ్రీధర్ యాలాల పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత వెలుగొందింది. అతని జర్నలిస్టిక్ కృషికి మరొక గుర్తింపు దక్కడం జర్నలిజం వర్గాల్లో ఉత్సాహం నింపింది. అనేక మంది ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

జర్నలిజంలో ఆయన చేసిన కృషికి ప్రశంసలు

శ్రీధర్ యాలాల తెలుగు మీడియా, రాజకీయ విశ్లేషణ, సామాజిక అంశాలపై తన విశ్లేషణలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన నిష్పాక్షికంగా, నిజమైన సమాచారాన్ని అందించడానికి కృషి చేస్తూ, ప్రజలకు అర్థవంతమైన వార్తలను అందించడంలో ముందుంటారని నిర్వాహకులలో ఒకరైన సౌమిత్ మీడియా ఛైర్మన్ డా ఎఎ వంశీ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మొర్డ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాఎఎ శ్రీననివాస్ అందేకర్, టిజి 24 టివి సిఈఓ యాసిఫ్ పాష, ప్రజా ప్రశ్న ఎడిటర్ గౌటి రామకృష్ణ తదితరులు శ్రీధర్ యాలాల చేసిన కృషిని కొనియాడారు.

ఈ అవార్డు ద్వారా, జర్నలిజం రంగంలో అంకితభావంతో పనిచేసే ప్రతిభావంతుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఎంతటి ప్రధానమో మరోసారి రుజువైంది. ఇతర జర్నలిస్టులకు ప్రేరణగా నిలిచే శ్రీధర్ యాలాల విజయాన్ని జర్నలిజం వర్గాలు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ రోడ్లపై ఇక హలీం బట్టీలు కనిపించవా..!

హైదరాబాద్‌లో హలీం నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. తాము ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్న హలీం బట్టీలను కూల్చివేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ సిబ్బందిపై హలీం నిర్వాహకులు మండిపడుతున్నారు. అన్ని అనుమతులు తీసుకునే హలీం స్టాళ్లు నిర్వహిస్తున్నామని, ఇలా చేసి మా పొట్ట కొట్టవద్దంటూ ప్రాధేయపడుతున్నారు. నగరంలో రంజాన్ మాసం వస్తుందంటే ఎక్కడ చూసినా హలీం సందడే కనబడుతుంది. రంజాన్ వస్తుందంటే చాలు.. ఎప్పుడెప్పుడు ఆస్వాదిద్దామా అని హలీం ప్రియులు ఎదురుచూస్తుంటారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంత ప్రత్యేకమైందో.. హలీం మీద ఉన్న ఇష్టం కూడా అంతే స్థాయిలో ఉంటుంది. జనాలు అంతగా ఇష్టపడే హలీంకి సంబంధించిన వ్యాపారాన్ని తమకు కాకుండా చేసి ఇలా ఇబ్బందులు పెడుతున్నారని హలీం నిర్వాహకులు చెబుతున్న మాట.నగరంలోని బంజారాహిల్స్ సలీంనగర్‌లో కొందరు హలీం నిర్వాహకులు రోడ్డెక్కారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హలీం బట్టీలను కూల్చివేశారని మండిపడుతున్నారు. గత 30 ఏళ్లుగా ఇక్కడే హలీం విక్రయాలు సాగిస్తున్నామని, ఇదే తమ జీవనాధారమని ఇప్పుడు కొత్తగా ఇలా తమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయడం సరికాదని అంటున్నారు. మా తాతముత్తాతల దగ్గరి నుంచి ఏటా హలీం వ్యాపారం నిర్వహిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇలా ఇబ్బందులు ఎదురవలేదని చెబుతున్నారు. మాలాంటి పేదలపైన ఇలా అధికారులు జులుం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని, దీనిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని అంటున్నారు. రంజాన్ మాసం దృష్ట్యా ఒక నెల వ్యాపారం నిమిత్తం బట్టీ ఏర్పాటు చేసుకున్నామని, నెల గడిచిన తర్వాత తమంతట తామే వాటిని తొలగిస్తామని.. కానీ, ఇంతలో ఇలా చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని నిర్వాహకులు ఆందోళనతో చెబుతున్నారు. అయితే నిర్వాహకుల దయనీయ పరిస్థితి ఇలా ఉంటే, రోడ్డు పక్కన ఏర్పాటు చేసే హలీం బట్టీల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని.. అందుకే తొలగించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు నిర్వహించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరిస్తున్నారు. నియమ నిబంధలను అతిక్రమించి రోడ్డుకు ఇరువైపులా హలీం బట్టీలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు.

# పసి పాపకు పేరుపెట్టిన మాజీ మంత్రి కేటీఆర్..

ఓ పసిపాపకు నామకరణం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. కొద్ది రోజుల క్రితం జరిగిన లగచర్ల పోరాటం అందరికీ తెలిసిందే..! వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మసిటీకి భూములు ఇవ్వబోము అంటూ అక్కడి గిరిజన రైతులు ప్రభుత్వ అధికారులపై పోరాటం చేశారు. గ్రామ సభకు వచ్చిన జిల్లా కలెక్టర్‌పై తిరగబడ్డారు. ప్రభుత్వ వాహనాలు ధ్వంసం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అదొక సంచలనంగా మారింది.ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రేవంత్ రెడ్డి కఠిన చర్యలు చేపట్టింది. ఈ ఘటనకు బాధ్యులైన 32 మంది లగచర్ల రైతులను జైలుకు పంపించింది ప్రభుత్వం. అయితే ఈ మొత్తం లగచర్ల ఉద్యమంలో హైలెట్ గా నిలిచింది జ్యోతి అనే మహిళ. గర్భవతిగా ఉన్న జ్యోతి తన భర్తను ఎలాంటి సంబంధం లేకుండా జైలుకు పంపారంటూ.. ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల సంఘం వరకు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఢిల్లీ వరకు వెళ్లి నేషనల్ హ్యూమన్ రైట్స్ ముందు తన గోడు వినిపించింది. మీడియాలో కూడా లగచర్ల పోరాటం పై మాట్లాడుతూ గిరిజనుల గూడును వినిపించిన జ్యోతి అందరికీ గుర్తుండిపోయింది.అప్పుడు గర్భవతిగా ఉన్న జ్యోతి రెండు వారాల క్రితం ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే మొదటి నుంచి లగచర్ల పోరాటానికి మద్దతుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఫిబ్రవరి 10, సోమవారం అదే ప్రాంతంలో రైతు ధర్నా నిర్వహించింది. అక్కడికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా వెళ్లారు. లగచర్ల ప్రజలు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అక్కడికి వచ్చిన జ్యోతి తన కూతురికి నామకరణం చేయమని కేటీఆర్ ని అడిగింది. చాలా సంతోషంగా ఆ పాపను చేతుల్లోకి తీసుకున్న కేటీఆర్ ఆ అమ్మాయికి భూమి నాయక్ అని పేరు పెట్టారు. భూమికోసం మీరు చేసిన పోరాటానికి గుర్తుగా ఈ పాపకు భూమి నాయక్ అని పేరు పెడుతున్నానంటూ చెప్పారు.

ఆ పోరాటం జరుగుతున్న సమయంలో పార్టీ ఇచ్చిన మద్దతుకు జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాదు రెండు మూడుసార్లు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన జ్యోతి తాను ఆసుపత్రికి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నట్లుగా చెప్పారు. దీంతో జ్యోతి ఆసుపత్రికి వెళ్లేందుకు.. డెలివరీ అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని తాము చూసుకుంటామంటూ హామీ ఇచ్చి అండగా నిలిచారు కేటీఆర్.

# ఈ వేగం సరిపోదు, ఇంకా స్పీడ్ పెంచాలి

మంత్రులు, అధికారులతో సమీక్షలో కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రభుత్వం ఎన్ని పనులు చేస్తున్నా.. కొందరు అధికారుల తీరుతో చెడ్డ పేరు వస్తోందన్నారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. అలాంటి వాళ్లు ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఇక ఫైళ్ల క్లియరెన్స్ విషయంలోనూ అధికారులు స్పీడ్ పెంచాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. ప్రజల బాధలను ఓపికతో వినాలి. సేవకులం అనే భావనతో పనిచేయాలన్నారు. టెక్నాలజీని అనుసంధానం చేసుకుంటూ అధికారులు పనిచేయాలన్నారు సీఎం చంద్రబాబు.వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు రివ్యూ నిర్వహించారు. వారం రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు జరిగాయన్నారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ, రైల్వే సేవలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. యూజర్ ఫ్రెండ్లీగా వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ఉండాలన్నారు. కార్యాలయాలకు ప్రజలు రావాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖలు సర్వర్ స్పీడ్ పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాలని కొన్ని శాఖల అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా శ్రీశైలం సహా అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఏర్పాట్లు చేయాలని ఏపీ సీఎం ఆదేశించారు.

# వీరరాఘవ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు..

మ్యూజిక్ టీచర్‌గా కెరీర్ మొదలుపెట్టిన వీరరాఘవ రెడ్డి ఒక పద్ధతి ప్రకారం తన ప్లాన్ అమలు చేసేందుకు ప్రైవేట్ ఆర్మీని రెడీ చేసుకున్నాడు.. కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసి మొదటి స్లాట్‌లో 5 వేల మందిని రిక్రూట్ చేసుకోవాలని టార్గెట్‌గా పెట్టుకున్నాడు. 20 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవాళ్లను రిక్రూట్ చేసుకుంటున్నాడు. కనీసం 5 కిలోమీటర్లు నడిచే శక్తి ఉండి తాను చెప్పించి చెప్పినట్టు చెస్తే చాలు.. అలాంటి వాళ్లకు జీతాలిచ్చి తన వెంట తిప్పుకుంటున్నాడు.రామరాజ్యంలో చేరిన వారికి ప్రతి నెల 20 వేల జీతంతో పాటు వసతి కల్పిస్తామని హామీ ఇస్తున్నాడు ఈ వీర రాఘవరెడ్డి. 350 రూపాయల రుసుముతో గత ఏడాది సెప్టెంబర్ 1నుంచి డిసెంబర్ 31వరకు కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా చేశారు.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు రామరాజ్యం ఆర్మీకి 1 లక్ష 20వేల 599 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఐతే.. అంతకు కొన్ని రెట్లు మొత్తం దందాలతో లాక్కున్నట్టుగా అనుమానిస్తున్నారు. అందుకు పూర్తి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. %జ౯ాజ% సెక్షన్ 340ని న్యాయ వ్యవస్థలోని కొందరు నిర్లక్ష్యం చేశారని.. దీని ద్వారా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసిన వీర రాఘవరెడ్డి వాదనగా ఉంది. తానేదో హిందూధర్మం ఉద్ధరణకు పనిచేస్తున్నట్టు బిల్డప్ ఇస్తూ.. కొన్ని ఆలయాలకు వెళ్లి అక్కడి అర్చకుల్ని బెదిరించడం వాళ్ల నుంచి డబ్బులు లాక్కునే ప్లాన్‌లు వేయడం రాఘవరెడ్డికి పరిపాటిగా మారింది.– చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్‌పై దాడితో ఒక్కసారిగా వీర రాఘవరెడ్డి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఇచ్చిన ఫిర్యాదుతో దాడి చేసిన బ్యాచ్‌ను గుర్తించి ఒక్కొకరినీ అరెస్టు చేస్తున్నారు. చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలించారు. వీర రాఘవరెడ్డిని 5 రోజులు కస్టడీ కోరుతూ ఉప్పరపల్లి కోర్టులో మొయినాబాద్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దాడి చేసిన మొత్తం 25 మందిని గుర్తించారు.. వాళ్ల కోసం ఏపీలో తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. రంగరాజన్‌పై దాడి కేసులో %ూా%1 వీర రాఘవరెడ్డి ఉన్నాడు.. ఇతను మ్యూజిక్ టీచర్.. %ూా%2 సాయన్న.. ఇతను ఓ మెడికల్ షాప్ ఓనర్. %ూా%3గా ఉన్న భూక్య గోపాలరావు డైలీ లేబర్‌గా చెప్తున్నారు.. ఈ కేసులో %ూా%4గా భూక్య శ్రీను ఉన్నాడు. అతను టైలర్.. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూర్య ఆన్ యాక్షన్..

తెలంగాణలో ఇక చలి యవ్వారం అయిపోయినట్లే. మిస్టర్ సూర్య యాక్షన్‌లోకి దిగాడు. మార్నింగ్, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతల్లో పెద్ద సమస్య లేదు కానీ.. ఉదయం 9 దాటాక సూర్యుడు చెలరేగిపోతున్నాడు. సాయంత్రం 5 గంటల వరకు ఇదే పరిస్థితి ఉంటుంది. దాదాపు 35 డిగ్రీల వరకు టెంపరేచర్స్ రికార్డు అవుతున్నాయి. తాజాగా వెదర్ డిపార్ట్‌మెంట్ వార్నింగ్ బెల్స్ మోగించింది. తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరంలో రానున్న 3 నుంచి 5 రోజులు హై రేంజ్ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉంటాయని అంచనా వేసింది. తూర్పు, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో 38–40 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవవచ్చని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో కూడా ఉష్ణోగ్రత 36–38 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉన్నందున తీవ్రమైన వేడి నమోదయ్యే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..